క్లుప్తంగా

లక్ష్మారెడ్డి సేవలు మరువలేనివి..


మొక్క నాటుతున్న ఎఫ్‌డీఓ దామోదర్‌రెడ్డి

పాల్వంచ: విద్యారంగానికి కె.లక్ష్మారెడ్డి చేసిన సేవలు మరువలేనివని ఎఫ్‌డీఓ కట్టా దామోదర్‌రెడ్డి అన్నారు. కేఎల్‌ఆర్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు కె.లక్ష్మారెడ్డి జయంతిని పురస్కరించుకుని సోమవారం స్థానిక కేఎల్‌ఆర్ ఘాట్ వద్ద కేక్ కట్ చేశారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎఫ్‌డీఓ ప్రారంభించారు. కార్యక్రమంలో కేఎల్‌ఆర్ విద్యాసంస్థల చైర్‌పర్సన్ కె.నాగమణి, వై.మధుసూదన్‌రెడ్డి, సిద్ధార్థరెడ్డి, సింధురెడ్డి, స్నేహిత్‌రెడ్డి, మురళీప్రసాద్, కాశీవిశ్వనాథం పాల్గొన్నారు. న్యూలైఫ్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ సాలి భాస్కర్ ఆధ్వర్యంలో కేఎల్‌ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానంను సిద్ధార్థరెడ్డి ప్రారంభించారు. శంకర్, వేణు, మేరమ్మ, జ్యోతి, స్టాలిన్, నాగేందర్, గౌస్, థామస్ తదితరులు పాల్గొన్నారు.

డిస్మిస్డ్ కార్మికులకు తిరిగి ఉద్యోగాలు ఇవ్వాలి


మాట్లాడుతున్న ఆంతోటి నాగేశ్వరరావు

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణిలో డిస్మిస్డ్ కార్మికులకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కింద తిరిగి ఉద్యోగాలు కల్పించాలని సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆంతోటి నాగేశ్వరరావు విజ్ఞప్తిచేశారు. సోమవారం సింగరేణి హెడ్డాఫీస్ ఎదుట ఉన్న అసోసియేషన్ సెంట్రల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ విషయమై త్వరలో తాను సీఎం కేసీఆర్, కల్వకుంట్ల కవితతో పాటు ఇతర మంత్రులు, కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు, గుర్తింపు, జాతీయ కార్మిక సంఘాల నాయకులకు కలిసి వినతిపత్రాలు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మోరే రమేశ్‌కుమార్, జిమ్మిడి మల్లేశ్, కేఎం విక్టర్, ఓట్ల గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక

టేకులపల్లి: మున్నూరు కాపు సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు లక్కినేని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామ శాఖ నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కడుదుల వెంకటరామారావు, ప్రధాన కార్యదర్శిగా కడుదుల రాము, ఉపాధ్యక్షుడిగా యాసం ప్రసాద్, సహాయ కార్యదర్శిగా తిరుచి ముత్తుస్వామి, గౌరవ అధ్యక్షుడిగా కడుదుల వీరన్న, కోశాధికారిగా యాసం స్వామి, ప్రచార కార్యదర్శి సామినేని సాయితేజను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మూడెకరాల భూమి పంపిణీ చేయాలి

ఇల్లెందు: దళితులు, గిరిజనులకు మూడెకరాల భూమి పంపిణీ చేయాలని ఎన్డీ పట్టణ కార్యదర్శి సారంగపాణి కోరారు. సోమవారం ఇల్లెందులోని స్టేషన్‌బస్తీలో జరిగిన గ్రూప్ మీటింగ్‌లో పాల్గొని ప్రసంగించారు. మంగళవారం ఇల్లెందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఆందోళన, ప్రదర్శన చేపట్టనున్నామని, విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో యాకూబ్, శ్రీను, ఉమారాణి, మైబూబీ, నిజాంఅలీ, చిట్టి లక్ష్మి, హేమ, జయమ్మ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

సమ్మెలోకి మధ్యాహ్న భోజన కార్మికులు


టేకులపల్లి: వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

టేకులపల్లి/ఇల్లెందురూరల్: మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, మెనూ చార్జీలు తగ్గించాలనే డిమాండ్లతో సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్న భోజన కార్మికులు విధులు బహిష్కరించి సమ్మె నిర్వహించారు. ఈమేరకు టేకులపల్లి, ఇల్లెందు ఎంపీడీఓ కార్యాలయాల వద్ద సమ్మెను సీఐటీయూ నాయకులు ప్రారంభించి మాట్లాడారు. ఇల్లెందులో సమ్మెకు ఎన్డీ నాయకుడు ఆవునూరి మధు సంఘీభావం ప్రకటించగా వివిధ సంఘాల నాయకులు అబ్దుల్‌నబీ, సుల్తానా, ఆలేటి కిరణ్, కనకమ్మ, కుమారి, సావిత్రి, రేణుక, కౌసల్య, మన్యం మోహన్‌రావు, నాగలక్ష్మి, సోన, భద్రమ్మ, నాగమణి, పాపమ్మ, మంగి, పొట్లెమ్మ, బూలి పాల్గొన్నారు.

డిజిటల్ లైబ్రరీ పూర్తవుతుందా?

- పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు అందుబాటులోకి రాని గ్రంథాలయం
- ఇల్లెందులో నెలలుగా కొనసాగుతున్న నిర్మాణ పనులు
- వచ్చే అక్టోబర్ నాటికి కూడా కష్టమే?


ఇల్లెందు జేకే ఏరియాలో నిర్మిస్తున్న డిజిటల్ లైబ్రరీ భవనం

ఇల్లెందు: ఇల్లెందులోని జేకే ఏరియాలో చేపట్టిన డిజిటల్ లైబ్రరీ నిర్మాణ పనులు ఎంతకూ పూర్తికావడం లేదు. ఐటీడీఏ ఇంజనీరింగ్ విభాగం పర్యవేక్షణలో ఆరు నెలలుగా ఈ భవన నిర్మాణ పనులు చేపట్టగా.. ప్రభుత్వం ఉద్యోగ భర్తీ నోటిఫికేషన్లు జారీ చేస్తున్న నేపథ్యాన నిరుద్యోగులకు ఈ డిజిటల్ లైబ్రరీ ఉపయోగపడుతుంది. కానీ, పరీక్షలు ముగిసి, నియామకాలు చేపట్టే వరకు కూడా భవనం పూర్తయ్యే పరిస్థితి కానరావడం లేదు. ఆరు నెలల కిందట శంకుస్థాపన చేయగా, వచ్చే అక్టోబర్ నాటికి డిజిటల్ లైబ్రరీ పనులు పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నా కష్టమేననే భావన వ్యక్తమవుతోంది.

ఉపయోగాలు అనేకం..

డిజిటల్ లైబ్రరీ అందుబాటులోకి వస్తే అనేక ఉపయోగాలు ఉంటాయి. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు ఆన్‌లైన్‌లో అవసరమైన సమాచారం సేకరించుకోవడం వీలవుతుంది. సుదూర ప్రాంతాలకు వెళ్లి రూ.లక్షలు వెచ్చించి శిక్షణ పొందలేని వారు ఇక్కడే సమాచారమంతా తీసుకుని పరీక్షలకు సిద్ధం కావొచ్చు. అలాంటి డిజిటల్ లైబ్రరీ పనులు నత్తనడకన సాగుతుండడంపై నిరుద్యోగుల్లో అసహనం వ్యక్తమవుతోంది. మరోపక్క పట్టణంలో శాఖా గ్రంథాలయాలున్నా వాటిలో ఆన్‌లైన్ సేవలు అందులేకపోవడంతో అవస్థలు పడుతున్నారు.

వారోత్సవాలకే పరిమితం

గ్రంథాలయాల ద్వారా విజ్ఞానాన్ని ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో ఏటా నవంబర్‌లో గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తుంటారు. అయితే, ఈ వారోత్సవాలను కూడా మొక్కుబడిగా నిర్వహిస్తున్నారనే విమర్శలున్నాయి. మరోపక్క గ్రంథాలయాలకు ఆశించిన స్థాయిలో ఆదాయం లభించటం లేదు. నెలకు రూ.2 వేలు ఇచ్చి నీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, విద్యుత్ బిల్లులు, పేపర్లు, పరిశుభ్రత పాటించాలని ఆదేశాలు ఇస్తున్నారు. ఇక గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలకు వచ్చే పనుల్లో 10 శాతంలోపు గ్రంథాలయాల సెస్‌గా ఇవ్వాల్సి ఉంది. అలా నిధులు వస్తే గ్రంథాలయాల నిర్వహణ మెరుగ్గా సాగేది. కానీ, నిధులు సక్రమంగా విడుదల చేయకపోవటంతో గ్రంథాలయాలు ఆశించినంతగా అభివృద్ధికి నోచుకోవడంలేదు.

అక్టోబర్ నాటికి అందుబాటులోకి తీసుకొస్తాం..



డిజిటల్ లైబ్రరీ నిర్మాణ పనులు వచ్చే అక్టోబర్ నాటికి పూర్తిచేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం. పనులు కొంత అలస్యమైన విషయం వాస్తవమే. పలు రకాల కారణాలతో పనుల్లో జాప్యం జరిగింది. ప్రస్తుతం అలా జరగకుండా పనులను తరచుగా పర్యవేక్షిస్తూ గడువులోగా పూర్తి చేసేలా కాంట్రాక్టర్‌కు సూచనలు చేస్తున్నాం. ఏదిఏమైనా త్వరలోనే నిరుద్యోగులకు డిజిటల్ లైబ్రరీని అందుబాటులోకి తీసుకొస్తాం. అలాగే, గ్రంథాలయంలో అన్ని రకాల సౌకర్యాలతోపాటు నిరంతరాయంగా ఆన్‌లైన్ సేలు అందించనున్నాం.

–సాలార్, ఏఈ, ఐటీడీఏ, ఇల్లెందు

నిరుద్యోగులకు గ్రంథాలయం ఉపయోగపడాలి..



స్వస్థలంలోనే ఉండి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి డిజిటల్ లైబ్రరీ ఉపయోగపడాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ సౌకర్యం ఉంటుంది కాబట్టి ఎలాంటి సమాచారాన్ని అయినా కూడా నిమిషాల్లో పొందవచ్చు. కానీ, లైబ్రరీ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే ప్రభుత్వం నుంచి నోటిఫికేషన్లు వస్తున్నందున డిజిటల్ లైబ్రరీ పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలి.

–బిదదం వంశీ, నిరుద్యోగి, ఇల్లెందు

వేగంగా పూర్తి చేయాలి..



తెలంగాణలో ఉద్యోగ అవకాశాలే అంతంత మాత్రంగా ఉన్నాయి. నోటిఫికేషన్ల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్నాం. ఈమధ్యనే ప్రభుత్వం పలు ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చింది. అలాంటి తరుణంలో విడుదలయ్యే నోటిఫికేషన్లకు సిద్ధమయ్యేందుకు డిజిటల్ లైబ్రరీ పూర్తయితే ఉపయోగంగా ఉండేది. అలా జరగకపోవడంతో సరైన మెటీరియల్ లభించక ఇబ్బంది పడుతున్నాం.

–చాందావత్ రమేశ్‌బాబు, టీఎస్ఎస్ఎఫ్ నాయకుడు, ఇల్లెందు

విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

సింగరేణి(కొత్తగూడెం): విద్యారంగ సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌తో ఈ నెల 12న చేపడుతున్న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఐక్య వామపక్షాల విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. కొత్తగూడెంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులు విడుదల చేయడంతో పాటు హాస్టళ్ల విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలనే డిమాండ్లతో బంద్‌కు పిలుపునిచ్చామని తెలిపారు. సమావేశంలో నాయకులు బి.వీరభద్రం, బానోత్ ఉపేందర్, కంపాటి పృథ్వీ, ఆవుల సాంబ, ఇర్పా రాజేశ్, మంజుల, కారం సంధ్య, గణేశ్, నవీన్, నాగకృష్ణ, రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

12న విద్యాసంస్థల బంద్

జూలూరుపాడు: విద్యారంగ సమస్యల సాధనకు ఈ నెల 12న చేపడుతున్న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బోడా అభిమిత్ర కోరారు. జూలూరుపాడులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బంద్‌కు పాఠశాలలు, జూనియర్ కళాశాలల యాజమాన్యాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఇల్లెందులో..

ఇల్లెందు: ఈ నెల 12న తలపెట్టిన విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని అఖిలపక్ష విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. సోమవారం ఇల్లెందులో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ నేతలు నరేందర్, అభిమన్యు, గణేశ్, ఇర్పరాజేశ్ మాట్లాడారు. పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని, ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తండాల్లో 'సీత్లా' సందడి


ప్రతిమలకు ప్రత్యేక పూజలు చేస్తున్న గిరిజనులు

జూలూరుపాడు: తండాల్లో సీత్లా (దాటుడు) పండగ సందడి నెలకొంది. జూలైలో మంగళవారాల్లో గిరిజనులు సీత్లా పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకుంటారు. క్యంకాళీ (కాళికామాతా), తోల్జా (తులజ భవానీ), మేరామ (జగదాంబమాతా), సీత్లా (సీతమ్మమాతా), మంత్రాల్ (మంత్రాల్‌మాతా), హింగ్లాజ్ (హింగ్లాజ్‌మాతా), ద్వాల్‌అంగల్ అమ్మవార్లను కొలిచే పండుగ ఇది. ఈ ఏడుగురు దేవతల్లోని చిన్నవారైన సీత్లా భవానీ మాతాను పూజించడం పూర్వకాలంగా వస్తున్నది. పశువులకు ఎలాంటి రోగాలు రాకుండా రక్షించాలని, పంటలు సమృద్ధిగా పండాలని వేడుకుంటూ సీత్లా భవానీ మాతాకు ప్రత్యేక పూజలు చేస్తారు. తండాల పొలిమేర లేదా చెరువుగట్టుపై చెట్ల కింద ఏడుగురు దేవతలతోపాటు ఎదురుగా లుంకడియా ప్రతిమను ప్రతిష్ఠించి, జొన్నలు, పప్పు, శనగలను నానబెట్టి నైవేద్యంగా సమర్పిస్తారు. ఇళ్ల వద్ద తయారు చేసిన బోనం, పసుపు, కుంకుమ, నీళ్లతో యువతులు, మహిళలు సామూహికంగా బయలుదేరి దేవతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేస్తారు. కోళ్లు, మేకలు, గొర్రెలను దేవతల చుట్టూ ప్రదక్షిణలు చేయించి బలి ఇస్తారు. పశువులన్నింటినీ ఒక చోట చేర్చి దేవతలకు బలి ఇచ్చిన మేకలు, గొర్రెల పేగుల మీదుగా బావి నుంచి తెచ్చిన నీళ్లతోపాటు రక్తం, పసుపు కుంకుమలను చల్లుతూ దాటిస్తారు. కారణంగానే దీనిని దాటుడు పండుగ అని కూడా అంటారు.

సీత్లా పండుగను ఐక్యంగా జరుపుకోవాలి

టేకులపల్లి: బంజారాలు సీత్లా పండుగను మంగళవారం ఐక్యంగా జరుపుకోవాలని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర అధికార ప్రతినిధి భూక్యా రవిరాథోడ్ కోరారు. సోమవారం ఆయన టేకులపల్లి మండలం కొత్తతండా(పి)లో మాట్లాడారు. జిల్లాల్లో వేర్వేరు రోజుల్లో కాకుండా రాష్ట్రమంతటా ఒకే రోజు జరుపుకుంటే గిరిజనుల ఐక్యతను చాటినట్లవుతుందని తెలిపారు. కాగా, సీత్లా పండుగను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి సెలవు ప్రకటించాలని కోరారు.

సీఎం ఫొటో పెట్టడం తగదు

టేకులపల్లి: పోడు భూమి కలిగిన రైతులందరికీ పోడు పట్టాలు ఇవ్వాలని, పోడు భూమి పట్టాలపై సీఎం కేసీఆర్ ఫొటో వేసుకోవడం రాజ్యాంగ విరుద్ధమని కాంగ్రెస్ నాయకులు లక్కినేని సురేందర్‌రావు, చీమల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సోమవారం టేకులపల్లి మండలం బద్దుతండా, ఎర్రాయిగూడెం, తుమ్మలచెలక గ్రామాలకు చెందిన బాధిత రైతులతో కలిసి ఐటీడీఏ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోడు భూమి లేకపోయినా పాస్ పుస్తకాలు మంజూరు చేయడంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. ఊకే రామకృష్ణ, వాసం రామకృష్ణ, నాగేంద్ర, శివనాయక్, రామారావు, ఊకే సురేశ్, నూనావత్ బాల, చింత రవి, ఊకే బుచ్చయ్య, ఊకే నాగేశ్వరరావు, ఊకే గోపాల్, ఊకే మల్లయ్య, పెనక సత్యనారాయణ, సరవయ్య, మాడే మల్లేశ్, పోలేబోయిన రంగయ్య, భుక్యా కాంతారావు, సూర్ణపాక జగ్గయ్య, ఊకే ఎర్రయ్య, పొట్టియ్య, రామనాథం పాల్గొన్నారు.

గిరిజనేతరులకు పోడు పట్టాలు ఇవ్వాలి

జూలూరుపాడు: గిరిజనులతోపాటు గిరిజనేతరులకు అటవీ హక్కు చట్టం ప్రకారం పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి యాసా నరేశ్ డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ శారదకు వినతిపత్రం ఇచ్చిన అనంతరం నరేశ్ మాట్లాడారు. ఏ ప్రభుత్వం కూడా సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వకపోవడంతో గిరజనేతరులు ఇబ్బంది పడుతున్నారన్నారు. బానోత్ ఇస్రా, గార్లపాటి వెంకటి, లకావత్ శ్రీను, ఊడల వెంకటేశ్వర్లు, రెడ్డిబోయిన గోవింద్, వల్లమల చందర్‌రావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పోడు పట్టాలు ఇవ్వాలని వినతి

పాల్వంచరూరల్: మండలంలోని రేగులగూడెం, మామిడిగూడెం గ్రామాలకు చెందిన 18 మంది రైతులకు పోడుపట్టాలు రాలేదని, విచారణ జరిపి వారికి పట్టాలు ఇవ్వాలని సోమవారం అయా గ్రామాలకు చెందిన పోడు సాగుదారులు తహసీల్దార్ రంగాప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. సత్యం, మొక్కటి రాంబాబు, విజయ్‌కుమార్, నాగేశ్వరరావు, సుగుణ, సతీశ్, ఎర్రయ్య పాల్గొన్నారు.

రేగళ్లలో పోడు పట్టాలివ్వాలి

కొత్తగూడెంరూరల్: లక్ష్మీదేవిపల్లి మండలం ఉమ్మడి రేగళ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని ఎనిమిది శివారు గ్రామాలకు చెందిన పోడురైతులకు పట్టాలివ్వాలని ఎంపీటీసీ మాజీ సభ్యుడు వాంకుడోతు కోబల్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. అమర్‌సింగ్, వెంకన్న, సురేశ్, శంకర్, శ్రీరామ్, రూప్లా, వాల్యా, సీతారాం, సత్యం, లాల్‌సింగ్, రమేశ్, శ్రీను పాల్గొన్నారు.

రైతుల ఖాతాలపై లాక్ ఎత్తివేయాలి



యూనియన్ బ్యాంకు ఎదుట ధర్నా చేస్తున్న ప్రజాపంథా నాయకులు

ఇల్లెందురూరల్: పాత బకాయిలు చెల్లించలేదనే నెపంతో ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా రైతుల ఖాతాల్లో జమ అయిన డబ్బులను డ్రా చేయకుండా బ్యాంక అధికారులు లాక్ చేయదాన్ని నిరసిస్తూ ప్రజాపంథా ఆధ్వర్యంలో సోమవారం యూనియన్ బ్యాంక ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు డబ్బులను బ్యాంకు అధికారులు అడ్డుకోవడం సరికాదని, చివరకు పింఛన్లు, కల్యాణలక్ష్మి డబ్బులను కూడా పాతబకాయికి ముడిపెట్టి ఖాతాలను లాక్ చేయడం తీవ్రంగా పరిగణించాల్సిన అంశమని హెచ్చరించారు. అనంతరం బ్యాంకు అధికారులకు వినతిపత్రం అందజేశారు. బుర్ర వెంకన్న, రాజు, బిచ్చా, కుమార్, రాఘవులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలు బంద్

పాల్వంచరూరల్: అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌తో కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా చేశారు. దీంతో మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలు మూతపడ్డాయి. గర్భిణులు, పిల్లలు కేంద్రాలకు వచ్చి తాళం వేసి ఉండడంతో వెనుతిరిగారు. ఈ విషయమై సీడీపీఓ కనక దుర్గను వివరణ కోరగా సోమవారం విధులు బహిష్కరించనున్నట్లు వారం కిందట వినతి పత్రాన్ని ఇచ్చారని తెలిపారు. మండలంలోని కారెగట్టు ప్రాథమిక పాఠశాల సోమవారం మధ్యాహ్నం మూతబడింది. తరగతి గదుల్లో పీహెచ్‌సీ సిబ్బంది దోమల మందు పిచికారీ చేయడంతో మధ్యాహ్నం ఉపాధ్యాయులు, విద్యార్థులు తాళం వేసి వెళ్లిపోయారు.

పైరవీలకు చోటు ఇవ్వొద్దు


నిరసన తెలుపుతున్న నాయకులు

సూపర్‌బజార్(కొత్తగూడెం): దళితబంధు పథకాన్ని పైరవీలకు తావు లేకుండా పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ అనుబంధ దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌ఎస్) ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేసి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీహెచ్‌ఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బందెల నర్సయ్య, సలిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ రెండు దఫాలు మంజూరు చేసిన ప్రభుత్వం ఇక పథకాన్ని ఎత్తివేసే పరిస్థితులు కనిపిస్తున్నా యని ఆరోపించారు.కె.రత్నకుమారి, మామిడాల ధనలక్ష్మి, కొచ్చెర్ల జోసెఫ్, ధనలక్ష్మి పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పాల్వంచరూరల్: మండలంలోని లక్ష్మీదేవిపల్లి సాంఘిక సంక్షేమ బాలుర (సీఈఓ) కళాశాలలో ఖాళీగా ఉన్న ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపీసీ గ్రూప్‌లో సీట్ల భర్తీ కోసం ఈ నెల 14 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆర్‌సీఓ ప్రత్యూష సోమవారం ఒక ప్రకటనలో కోరారు. 9 జీపీఏ సాధించిన, అర్హత పరీక్ష రాసిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

'ప్రాణం తీసిన పైసలు' కథకు బహుమతి

ఇల్లెందు: పట్టణానికి చెందిన టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు ఎస్.రంగనాథ్ రాసిన ప్రాణం తీసిన పైసలు కథకు ప్రత్యేక బహుమతి లభించింది. హైదరాబాద్‌లో శనివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ వీసీ తంగెడ కిషన్‌రావు, బలగం సినిమా డైరెక్టర్ యల్దండి వేణు చేతుల మీదుగా ఆయన బహుమతి అందుకున్నారు.

పోడు పట్టాల పంపిణీ

సాక్షి ఎఫెక్ట్..

ఇల్లెందురూరల్: రేపల్లెవాడలో సోమవారం సర్పంచ్ కౌసల్య ముగ్గురు రైతులకు పోడు పట్టాలు పంపిణీ చేశారు. గ్రామానికి మంజూరైన పోడు పట్టాలలో ముగ్గురు గిరిజనులకు పలు కారణాలు చూపుతూ నిలిపి వేశారు. ఈ ఘటనపై 'పోడు పట్టాల పంపిణీ వివాదాస్పదం' శీర్షికతో సోమవారం 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి పట్టాలు అందించారు.

ఐదో రోజుకు చేరిన జీపీ కార్మికుల సమ్మె


సుజాతనగర్: మాట్లాడుతున్న కాసాని ఐలయ్య


జూలూరుపాడు: సంఘీభావం తెలుపుతున్న పలు పార్టీల నాయకులు


చుంచుపల్లి: కార్మికుల సమ్మె శిబిరంలో మాట్లాడుతున్న ఎర్రా కామేశ్


పాల్వంచరూరల్: మోకాళ్లపై కూర్చుని నిరసన తెలుపుతున్న కార్మికులు

సుజాతనగర్: పంచాయతీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య డిమాండ్ చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట కార్మికులు చేస్తున్న సమ్మె సోమవారం ఐదోరోజుకు చేరింది. సమ్మె శిబిరాన్ని సందర్శించిన అనంతరం ఐలయ్య మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతన హక్కు చట్టం వర్తింపజేయాలన్నారు.

కార్మికులను పర్మినెంట్ చేయాలి

జూలూరుపాడు: గ్రామ పంచాయతీ కార్మికులను పర్మనెంట్ చేసి వేతనాలు పెంచాలని సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షుడు బానోత్ నవీన్‌రాథోడ్ డిమాండ్ చేశారు. జూలూరుపాడులో గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం ఐదో రోజుకు చేరుకుంది. నవీన్ రాథోడ్‌తోపాటు కాంగ్రెస్ నాయకులు మాళోత్ మంగీలాల్‌నాయక్, వాంకుడోత్ కిషన్‌నాయక్, గుగులోత్ శ్రీనివాసరావు, బానోత్ మంగులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో గోపాల్‌రావు, గుగులోత్ రాంబాబు, నాంగేంద్రబాబు, భూక్యా ఈర్యా, సొబ్బన లాలయ్య, ఉబ్బనపల్లి నరేశ్, సిరికొండ నరసింహారావు, హనుమంతరావు, తంబర్ల లక్ష్మి, ఎస్కే గౌస్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమ్మెపై స్పందించాలి

పాల్వంచరూరల్: గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెపై ప్రభుత్వం స్పందించాలని జేఏసీ నాయకుడు మహమ్మద్ యూసుఫ్ డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం నాటికి ఐదో రోజుకు చేరింది. ఈ సందర్భంగా కార్మికులు మోకాళ్లపై నిల్చుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యుసుఫ్ మాట్లాడారు. కార్యక్రమంలో కార్మికులు రెడ్డిమల్ల భిక్షం, పూర్ణ, చంచలపూడి శ్రీనివాసరావు, రాజ్‌కుమార్, భద్రు, భాస్కర్, మేక శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చుంచుపల్లిలో..

చుంచుపల్లి: కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రా కామేశ్ డిమాండ్ చేశారు. సోమవారం బస్టాండ్ సెంటర్‌లోని సమ్మె శిబిరానికి హాజరై మద్దతు తెలిపారు. సాయి, తంబర్ల నరసింహారావు, జెర్పుల కల్యాణ్, రాహుల్ పాల్గొన్నారు.

వేతనాల పెంపు ప్రకటన వట్టిమాటేనా?


మాట్లాడుతున్న సాబిర్‌పాషా

సింగరేణి(కొత్తగూడెం): మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.3 వేలు గౌరవ వేతనాలు చెల్లిస్తామని అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రకటన, జారీ చేసిన జీఓ నంబర్–8 వట్టిమాటేనా అని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్‌పాషా ప్రశ్నించారు. బకాయి బిల్లులు, వేతనాలు చెల్లించాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ అనుబంధ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం సమ్మె చేశారు. బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు శిబిరం వద్ద సాబిర్‌పాషా మాట్లాడారు. నరాటి ప్రసాద్, విజయలక్ష్మి, పుష్పావతి, ప్రభావతి, మంగ వెంకటలక్ష్మి, గడ్డం రాధ, ఇందిర, రాంబాయి పాల్గొన్నారు.

ఇల్లెందులో దిండిగాల జన్మదిన వేడుకలు


రాజేందర్‌ను సత్కరిస్తున్న నాయకులు

ఇల్లెందు: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, టీఆర్ఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు దిండిగాల రాజేందర్ జన్మదిన వేడుకలను సోమవారం ఇల్లెందులో నిర్వహించారు. సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పాలు పండ్లు పంపిణీ చేసి, మొక్కలు నాటారు. హైస్కూల్లో పేద విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. అభిమానులు రక్తదానం చేశారు. కేక్ కట్ చేశారు. ఆయా కార్యక్రమాల్లో పడిదల నవీన్, పులిగళ్ల మాధవరావు, జానీపాషా, మంతపురి రాజుగౌడ్, ఎస్.రంగనాథ్, మేకల శ్యాం, యలమద్ది రవి, దుర్గారావు, భావ్‌సింగ్, దేవీలాల్, శ్రీనివాస్, శంకర్‌రావు, నరేందర్, రమేశ్, శివ, మహేందర్, రాజేశ్, సునిల్, శ్రీకాంత్, వెంకట్, రాజశేఖర్, చింటురెడ్డి, పూర్ణాచారి పాల్గొన్నారు. కోరం కనకయ్య, మడత వెంకట్‌గౌడ్ రాజేందర్‌కు శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. మున్సిపల్ చైర్మన్ డీవీ, ఎమ్మెల్యే హరిప్రియ ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.

కొత్తగూడెంలో..

కొత్తగూడెంఅర్బన్: గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ పుట్టినరోజు వేడుకలు సోమవారం గ్రంథాలయం ఆవరణలో నిర్వహించారు. గ్రంథాలయ ఆవరణలో మొక్కల రాజశేఖర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. బలరాం, దస్తగిరి పాల్గొన్నారు.